క్లుప్తంగా

దళితులపై దాడులు ఆపాలి

తెనాలిఅర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై అగ్ర వర్ణాల దాడులు పెరిగాయని, వాటిని ఎదు ర్కొనేందుకు మాదిగలందరూ సిద్ధంగా ఉం డాలని బాబు జగ్జీవన్‌రామ్ తెనాలి కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మారీసు పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అమృతలూరు మండలం పెద పూడిలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఐమళ్ల ప్రమోద్‌పై అగ్రవర్ణాల వారు దాడి చేయడాన్ని ఖండించారు. అన్ని రాజకీయ పార్టీ లు వచ్చే ఎన్నికల్లో మాదిగలకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో అత్తోట చంటి, అత్తోట శరత్‌బాబు, అత్తోట శ్యామ్‌బాబు, నలుకుర్తి రమేష్, మేకల సురేష్, సిద్దెల రమణరావు, కొమ్మురాయల్ పాల్గొన్నారు.

అభయాంజనేయుడికి విశేష పూజలు



తెనాలి: కార్తిక మాసం ఆఖరు మంగళవారం స్థానిక మారీసు పేటలోని అభయాంజనేయ స్వామికి ఆకు పూజ జరిగింది. గారెలు దండ, పానకం సమర్పించారు. రామాలయం, శివాలయంలో కార్తిక మాసం విశేష పూజలు నిర్వహించినట్లు ధర్మకర్తలు లంక శివానందకుమార్, ఆంజనేయప్రసాద్ తెలిపారు. శివకేశవుల ఆశీసులు అందరిపై ఉం డాలని కోరుకుంటున్నామని తెలిపారు. కూన పల్లి నారాయణస్వామి, ప్రధాన అర్చకులు సర్వజ్ఞ శర్మ, వాసుదేవరావు పాల్గొన్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

తెనాలిరూరల్: కట్నం వేధింపులపై కేసు నమో దైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ చెంచుపేటకు చెందిన శైలజ తన భర్త సుధీర్‌బాబు, అత్తింటి వారు అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరక వేధింపు లకు గురి చేస్తున్నారని పోలీసులను ఆశ్రయిం చింది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు త్రీ టౌన్ పోలీసులు మంగళవారం రాత్రి తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

తెనాలిరూరల్: పేకాట శిబిరంపై ఎస్ఈబీ అధి కారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. తెనాలి మారీసుపేట ఓవర్ బ్రిడ్జి సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో గుం టూరు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, తెనాలి ఎస్ఈబీ అధికారులు సం యుక్తంగా తమ సిబ్బందితో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. పేకాట ఆడు తున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 3,30,910లు, 7 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి, త్రీ టౌన్ పోలీసులకు అప్పగించారు. దాడుల్లో ఎస్ఈబీ తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, జిల్లా టాస్క్‌ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ కేఎం డీ అరిఫ్, ఎస్ఈబీ తెనాలి ఎస్ఐ ఎం. విని తారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం చోరీ

పట్నంబజారు: నివాసంలో చోరీ ఘటనపై కేసు నమోదైంది. పాతగుంటూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీసీ కాలనీలో నివాసం ఉండే హసీనా ఈనెల 11వ తేదీ రాత్రి అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆమె తల్లి నివాసానికి వెళ్లారు. మంగళవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపులు పగులగొట్టి ఉండటం గమనించింది. ఇంట్లోకి వెళ్లి చూడగా 24 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురై నట్లు గుర్తించి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు

తాడేపల్లిరూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ నిఘా విభాగం ఆధ్వ ర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు సీఆ ర్‌డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ డాక్టర్ ప్రత్తి పాటి విజయకుమార్ మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. మొత్తం 3370 సర్వీసులను తనిఖీ చేయగా, వారిలో అనుమతి పొందిన లోడ్ కంటే ఎక్కువగా లోడ్ వినియోగించుకుం టున్న గృహ, వాణిజ్య, పారిశ్రామిక సర్వీసుల్లో 70 మందిని గుర్తించి, వీరి వద్ద నుంచి రూ.3,32,600 వసూలు చేశామని చెప్పారు. దాడుల్లో ఈఈలు కె.వి.ఎల్.ఎన్.మూర్తి, టీవీ తులసీరామ్, అధికారులు అక్కల సత్యనారా యణ, కె.వి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణిస్తే జరిమానా

ఫిరంగిపురం: పరిమితికి మించి ప్రయాణికు లతో ఆటోల్లో వెళ్లడం చట్టరీత్యానేరమని అం దుకు జరిమానా విధిస్తామని గుంటూరు ఎం ఈఐ కె.మల్లేశ్వరి పేర్కొన్నారు. మండల కేం ద్రంలోని రేపూడి గ్రామ శివారులో మంగళ వారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులను ఆటోల్లో పరిమితికి మించి తీసుకెళ్తున్నారని చెప్పారు. అటువంటి వాటిపై కేసులు నమోదు చేస్తామని అవసరమైతే లైసెన్సును కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. గూడ్సు వాహనాల్లో ప్రయాణికులను ఎక్కిం చడం నేరమని చెప్పారు. లైసెన్సు లేకుండా ప్రయాణించకూడదని, వాహనాలకు తప్పని సరిగా ఇన్సూరెన్సు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులకు సూచించారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాల లబ్ధి

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 40వ వార్డులో రెండవ రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం'

తెనాలిఅర్బన్: అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 40వ వార్డు ఐతా నగర్‌లోని సచివా లయం నుంచి మంగళవారం సాయంత్రం ప్రారం భించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అత్తోట నాగ వేణి, వైఎస్సార్ సీపీ నాయకులు అత్తోట శ్యామ్ దం పతుల ఆధ్వర్యంలో వార్డు నాయకులు అధిక సం ఖ్యల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని తెలియజేసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకు మార్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడు తున్నాయన్నారు. వాటిని ఉపయోగించుకున్న ఎం తో మంది మహిళలు తమ ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తెనాలి పట్టణంలో ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన రూ.8 కోట్ల నిధులతో పలు అభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టిన ట్లు చెప్పారు. ఐతానగర్ తన సొంత ప్రాంతమని, ఇక్కడి ప్రజలు తనను సొంత బిడ్డల భావించి అక్కున చేర్చుకుంటున్నారని చెప్పారు. 40వ వార్డు ప్రజలు తెలియజేసిన సమ స్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ వార్డులో ఇప్పటి వరకు రూ.17.16కోట్ల సంక్షేమ పథకాలను అందించినట్లు తెలిపారు. ఈ మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరే షన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ తెనాలి పట్టణ క్లస్టర్–2 అధ్యక్షుడు షేక్ దుబాయ్ బాబు, కౌన్సిలర్లు యాతాటి అనిల్, పేరం సంజీవ రెడ్డి, తాడిబోయిన రామయ్య, ఆవుల కోటయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొమ్ము రాయల్, 40వ వార్డు నాయకులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

16న స్వరలయ వేదిక రజతోత్సవాలు

- మంజుభార్గవికి జీవన సాఫల్య పురస్కారం
- లలిత కళల్లో ప్రముఖులకు ఆత్మీయ సత్కారాలు

తెనాలి: పట్టణానికి చెందిన సాంస్కృతిక సంస్థ స్వరలయ వేదిక రజతోత్సవాలు ఈ నెల 16న నిర్వ హించనున్నారు. ఈ వేడుకల్లో సినీనటి, నర్తకి మం జుభార్గవికి జీవనసాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. స్థానిక మారీసు పేటలోని సంస్థ కార్యాలయంలో మంగళవారం రజతోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సంస్థ వ్యవస్థాపకుడు సాయి లక్కరాజు వివరాలను తెలియజేశారు. కొత్త పేటలోని శ్రీతెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో ఆరోజు సాయంత్రం ఆరు గంటలకు ఆరంభించే ఉత్సవాల్లో డోలు, సన్నాయి, షహనాయి తదితర వాద్య ప్రదర్శనలు, లలిత, శాస్త్రీయ, భక్తి సంగీత కచేరీలు, జానపద, కూచిపూడి, భరతనాట్యం, ఆం ధ్ర నాట్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. అలాగే నిమ్మరాజు చలపతిరావు (పత్రికారంగం), చింతలపాటి మంజుల (సంగీతం)కు ప్రతిభా పుర స్కారాలు, కళాకారులు ఎం.సత్యవర్ధన్, లలితా మనీష, ఎం.సైదారావును ఆత్మీయ పురస్కారాలతో సత్కరిస్తారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకు మార్, తెలుగు అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ, శాసనసభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, సినీ పరిశోధకుడు సంజయ్‌కిశోర్, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొ ప్పరాజు వెంకటేశ్వర్లు, సింగపూర్ తెలుగు సమా జం పూర్వ అధ్యక్షుడు సత్యమూర్తి పాల్గొంటారని వివరించారు. ఆవిష్కరణలో సంస్థ అధ్యక్షుడు డి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, పి.సురేష్‌బాబు, హేమం త్‌కుమార్ పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరించిన సాయి లక్కరాజు

వేగంగా పంట నష్టం నమోదు



కొల్లిపర: తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పం ట నష్టం అంచనా వేగవంతంగా నిర్వహిస్తు న్నట్లు, రైతులు తమ పొలం వద్ద ఉండి అన్ని పత్రాలు అందజేసి నమోదు చేసుకోవాలని ఏవో కె.వెంటరావు సూచించారు. మంగళ వారం మండలంలోని వివిధ గ్రామాల్లో పంట నష్టం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 19 నుంచి 21 వరకు జాబితాను ఆర్బీకేల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి



తెనాలిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కు చట్టం 2023ని రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం ర్యాలీ నిర్వహిం చారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మండలపు వేణుగోపాలరావు మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ద్వారా స్థిరాస్తుల వివాదాలు సివిల్ కోర్టుల పరిధి నుంచి రెవెన్యూ ట్రిబ్యునల్‌కు మారతాయని చెప్పారు. ఈ ట్రిబ్యునల్‌లో చట్టాలతో సంబంధం లేకుం డా సహజ న్యాయసూత్రాలు ఆధారంగా తీర్పులు ఇస్తారని వివరించారు. దీని వల్ల రాజ కీయ నాయకుల పెత్తనం ప్రజల ఆస్తులపై ఉం డే ప్రమాదముందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. హరి దాసు గౌరీశంకర్, కంచర్ల చంద్రశేఖర్, సోలా శంకర్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

22న పీడీఎస్ఓ-ఎన్‌వైఎస్ రాష్ట్ర సదస్సు

గుంటూరు ఎడ్యుకేషన్: అరండల్ పేటలోని వైన్ డీలర్స్ కల్యాణ మండపంలో ఈనెల 22న పీడీ ఎస్ఓ–ఎన్‌వైఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పీడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.భాస్కర్ తెలిపారు. మంగళ వారం జిల్లాకోర్టు ఎదుట ఉన్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సదస్సు పోస్టర్లు ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 'విద్యా–ఉపాధి రంగాల సంక్షోభం–పాలకుల విధానాలు–విద్యార్థి, యువజనుల కర్తవ్యాలు' అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని వివరించారు. వి ద్య కార్పొరేటీకరణ, కాషాయీక రణకు వ్యతిరేకంగా పోరాటం చేసి విద్యాహ క్కును సాధించుకోవాలన్నారు. పీడీఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్.మోహన్, ఎన్‌వైఎస్ జిల్లా నాయకుడు కె.శ్రీను పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

గుంటూరు ఈస్ట్: వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం భారత్‌పేట 8వ లైనుకు చెందిన గడ్డం చందు కృష్ణ రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతని ఆచూకీ కోసం వెతికి కనిపించకుండాపోయి నట్లు నిర్ధారించుకున్న కుటుంబసభ్యులు మం గళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి

తెనాలిటౌన్: మానవ అక్రమ రవాణాను నిరోధిం చడం సమాజంలో అందరి బాధ్యతని ఏపీఎ జయశ్రీ అన్నారు. కొత్తపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కె.బ లరామకృష్ణ అధ్యక్షత వహించారు. సదస్సులో జయశ్రీ, ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగాలు, సినిమా అవకాశాలు ద్వారా మోసం చేసి, మహిళలను విదేశాల్లో అమ్ము తున్నారని, ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్నవారికి అవగాహన కల్పించి, రక్షించాలన్నారు. సదస్సులో సంస్థ సీనియర్ కో–ఆర్డినేటర్ బలరామ్, అసిస్టెం ట్ కో–ఆర్డినేటర్ అనిల్‌కుమార్, డీఆర్టీఓ కో–ఆర్డినే టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రాజెక్ట్ మేనేజర్ బలరామకృష్ణ

యుడైస్ ప్లస్ డేటా ఆన్‌లైన్ చేయాలి

తెనాలిఅర్బన్: పాఠశాలల్లో కల్పించిన మౌలిక వసతులను క్రమంత ప్పకుండా మెరుగు పరుస్తూ వాటి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం యుడైస్ ప్లస్ డేటా ఆన్‌లైన్ సిస్టంను ఏర్పాటు చేసిందని తెనాలి మండల విద్యాధికారి మేకల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి స్కూల్‌లో మంగళవారం ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుడైస్ ప్లస్ డేటాను ప్రతి ఏడాది ఎంటర్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎంట్రీ బేస్ విధానంపై అందరూ అవగాహన కలిగి ఉం డాలని సూచించారు. సమావేశంలో ఎంఈవో జయంతిబాబు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ లక్ష్మీనారాయణ

అవయవ దానంపై అవగాహన అవసరం

గుంటూరు మెడికల్: అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం జీజీహెచ్ సూపరిం టెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ నుంచి నగరపాలక సంస్థ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సోము ఉదయ్ కుమార్ అనుచరులతో కలిసి అవయ వదానం సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కొండా అవినాష్ బాబు అవయవ దానం సర్టిఫికెట్ గురించి సోషల్ మీడియాలో విజ్ఞప్తి పెట్టడంతో సోము ఉదయ్ కుమార్ స్పందించి అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. బ్రెయిన్ డెడ్‌తో చనిపో యిన మనిషి తన శరీరంలోని అవయవాలను పది మందికి దానం చేసేందుకు అవకాశం ఉందన్నారు. మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి అవయవాలు ఇతరులకు ఇవ్వడం వల్ల కొత్త జీవితాలకు ఊపిరి పోసినట్లుగా ఉంటుందని చెప్పారు. విజయ్, అజయ్, లక్ష్మణ్, కొండా అవినాష్ బాబు, పాల్గొన్నారు.

గుంటూరు జీజీహెచ్‌కు ఆల్కలైన్ వాటర్..


గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి ఆల్కలైన్ వాటర్ ప్లాంట్‌ను రూ.30 లక్ష లతో ఏర్పాటు చేసేందుకు రాయల్ కాప్స్, కారుణ్య సోషల్ సర్వీస్ ఆర్గనేజేషన్ ముందుకు రావడం అభి నందనీయమని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం డాక్టర్ కిరణ్ కుమార్‌ను ఆర్గనేజేషన్ వ్యవస్థాపకురాలు దేవి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి దేవి నాయుడు ముందుకు వచ్చి రూ. 30 లక్షల విలువ విలువ గల ప్లాంట్‌ను అందిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. దేవినాయుడు మాట్లాడుతూ ఆసుపత్రిలో వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి ప్లాంట్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా రూ.15 లక్షలు, రెండో విడతలో మరో రూ.15 లక్షలు ఖర్చు పెట్టనున్నట్లు వివరించారు.



డాక్టర్ కిరణ్‌కుమార్‌ను అభినందిస్తున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

నెహ్రూనగర్: రాజకీయ పార్టీల నుంచి అందిన అర్జీలు, ఫిర్యాదులను వెంటనే క్షేత్రస్థాయిలో పరి శీలించి, పరిష్కరించాలని నగరపాలక సంస్థ అద నపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ కె.లక్ష్మీశివజ్యోతి తెలిపారు. కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు మంగళవారం అదనపు కమిషనర్ చాంబర్‌లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిష నర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయిలో బీఎల్ ఓలు పరిశీలించాలన్నారు. ఈ నెల 9 వరకు అందిన వివిధ ఫారాలను బీఎల్ఓలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, రోజువారి నివేదిక ఇవ్వాలని ఆదేశిం చారు. ఏఈఆర్ఓ బి.శ్రీనివాసరావు, సూపరింటెండెం ట్ పద్మ, వైఎస్సార్ సీపీ నుంచి జానీబాషా, టీడీపీ నుంచి ఓంకార్, బీఎస్పీ నుంచి సిహెచ్.వాసు, బీజేపీ నుంచి ఆర్.భాస్కర్‌రావు, ఆమ్ ఆద్మీ నుంచి సేవ కుమార్, సిపిఎం నుంచి షేక్ ఖాసిం పాల్గొన్నారు.



ర్యాగింగ్ నిషేధంపై కరపత్రం విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ పూర్తిగా నిషే ధించబడినదని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ స్పష్టం చేశారు. ర్యాగింగ్ నిషేధం పై మంగళవారం వీసీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన లకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందిస్తు న్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహ చర విద్యార్థులకు ఏదైనా ఇబ్బంది కలిగిస్తే ర్యాగింగ్ కిందకు వస్తుందని, ర్యాగింగ్ జోలికి ఎవరు వెళ్లొద్దని సూచించారు. వర్సిటీలో ర్యాగింగ్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విద్యార్థులు ఏసమస్యలు వచ్చినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. క్యాంప స్‌తో పాటు వసతి గృహాలలో స్పెషల్ స్క్వాడ్ బృందాలను నియమిం చామని తెలిపారు. రెక్టార్ ఆచార్య పి.వర ప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఓఎస్‌డీ ఆచార్య కె.సునీత, సీడీసీ డీన్ ఆచార్య కె.మధుబాబు, సీడీఈ డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, బాలబాలికల హాస్టల్ వార్డెన్‌లు ఆచార్య వెంకట రత్నమ్మ, ఆచార్య నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో చెరగని ముద్ర వేసిన సీఎం జగన్

మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక

తెనాలిఅర్బన్: రాష్ట్రాభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెరగని ముద్రవేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొ న్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని 33వ వార్డు బాలాజీరావుపేటలోని సచివాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లా డుతూ సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నవరత్న పథకాల ద్వారా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడిందన్నారు. వైఎస్సార్ సీపీ తెనాలి పట్టణ క్లస్టర్–2 అధ్యక్షుడు షేక్ దుబాయ్ బాబు, 33వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ మొగల్ అహ్మద్‌బేగ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని చెప్పారు. ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపిం చాలని కోరారు. అలాగే 33వ వార్డులో ఇప్పటి వరకు రూ.28.83కోట్లతో పలు సంక్షేమ కార్యక్ర మాలు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం సచి వాలయంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల జాబితా బోర్డును చైర్‌పర్సన్ రాధిక ఆవిష్కరించారు. సమావేశంలో కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, మేనేజర్ అప్పలరాజు, పలువురు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

హాఫ్‌పేటలో 'పల్లెకు పోదాం'

తెనాలిటౌన్: రూరల్ మండలం హాఫ్‌పేట గ్రామం లో మంగళవారం 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ ధర్మరా జుల చెన్నకేశవులు ఆవిష్కరించారు. గ్రామ సెంట ర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరణ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పిం చారు. అనంతరం జరిగిన సభకు పార్టీ మండలా ధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఎంపీపీ చెన్నకేశవులు మాట్లాడుతూ గ్రామంలో రూ.14.84 కోట్లతో వివిధ సంక్షేమ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. అర్హులంద రికి ఇళ్ల స్థలాలు, పింఛన్‌లు అందజేస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శివకుమార్‌లను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాల కరపత్రా లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ తలమాల యర్రయ్య, ఎం పీటీసీ సభ్యులు ఇసుకపల్లి సుందరరావు, మాజీ ఎంపీటీసీ గోవతోటి సుధాకర్, పార్టీ గ్రామ కన్వీ నర్ కంచర్ల అబ్రహం, ఈవోపీఆర్డీ జి.సుభాష్‌చం ద్రబోస్, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, సీసీ వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ కనప ర్తి జ్యోత్స్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక



సంక్షేమ కరపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ చెన్నకేశవులు

నేటి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణ పరిధిలోని 17, 39 వార్డులలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు మున్సి పల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 17వ వార్డు సాలిపేట–1 సచివాలయం వద్ద ఉదయం 11 గంటలకు, 34వ వార్డు చెంచుపేట–2 సచి వాలయాల వద్ద మధ్యాహ్నం 3గంటలకు సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే సచివాలయాలలో సంక్షేమ పథకాల లబ్ధిదా రుల వివరాలు తెలియజేసే బోర్డులను ఆవిష్క రించనున్నట్లు వివరించారు. కౌన్సిలర్లు, అధికా రులు పాల్గొనాలని కోరారు.

వాహనదారులకు రూ.50 వేల జరిమానా

తెనాలిరూరల్: సరైన పత్రాలు లేకుండా వాహనా లను నడుపుతున్న వారికి అధికారులు జరిమానా విధించారు. రవాణా శాఖ అధికారులు తెనాలి ఆర్టీవో కార్యాలయ పరిధిలోని చేబ్రోలు మండలం లో ద్విచక్రవాహన తనిఖీల ప్రత్యేక డ్రైవ్‌ను మంగళ వారం సాయంత్రం నిర్వహించారు. ప్రాంతీయ రవాణా అధికారి కె. ప్రసాద్ మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ టి. రాఘవరావు, అసిస్టెంట్ మోటార్ వెహి కల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌బీ మధుసూదనరావు ద్విచక్రవా హనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 6 వాహనాలను గుర్తించి, కేసులు నమోదు చేశారు. మరో వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ అధికారులకు చిక్కాడు. ఏడు వాహనాలను జప్తు చేసి వాహన యజమానులకు రూ. 50 వేలు జరి మానా విధించారు. వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలని, నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



వాహన తనిఖీలో రవాణా శాఖ అధికారులు

ఘనంగా ఆరోగ్య మిత్ర డే

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో మంగళవారం ఆరోగ్య మిత్ర డే సదస్సు ఆసుపత్రిలోని శుశ్రుత హాలులో నిర్వహిం చారు. గుంటూరు జిల్లా ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వ యకర్త డాక్టర్ విజయ్ ప్రకాష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్య మిత్రలు విధి నిర్వహణలో అలసత్వం వహించకూడదన్నారు. ఆరోగ్య మిత్ర యాప్‌ను సకాలంలో పూర్తి చేయాలని, ఆరోగ్య ఆసరా విషయంలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని మిత్రాలను ఆదేశించారు.

- మిత్ర ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన ఆరో గ్య మిత్ర ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడు మా చర్ల బుజ్జి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం, క్రీస్తు బోధనలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స మన్వయకర్త, జిల్లామేనేజర్ డాక్టర్ విజయ్ ప్రకాష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్య క్ర మానికి రాష్ట్ర కార్యదర్శి కాకాని అప్పారావు, ప్రత్యూష, ఆరోగ్య మిత్ర జిల్లా నాయ కులు గుడేటి అనిల్‌కుమార్, అరుణ్ కుమార్, ఎ.నాగేశ్వరరావు, హరిబా బు, సుబ్బారావు, హుస్సేన్, దీనా కుమారి, భార్గవి, బాపట్ల రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతిపై ఎమ్మార్పీఎస్ నేతల ఆందోళన

పట్నంబజారు: యువకుడి మృతికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నేతలు రాస్తారోకో చేపట్టారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం మల్లా పాలెం గ్రామానికి చెందిన నాగిపోగు మోజెస్ (18)ను గత కొద్ది రోజుల క్రితం అక్కడి పోలీసులు కొంత మంది యువకులు గుంపులుగా ఉన్నారని వచ్చిన ఫోన్ కాల్ నేపథ్యంలో స్టేషన్‌కు తీసుకుని వచ్చి పంపించేశారు. మరుసటి రోజు తండ్రి నర సింహారావుతో కలిసి స్టేషన్‌కు వచ్చిన మోజెస్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో మనస్తాపానికి గురైన మోజెస్ ఈ నెల 6వ తేదీన స్టేషన్ వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకుని అంటించుకుకోవటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో యువకుడిని మార్కా పురం ఆసుపత్రికి తరలించిన అనంతరం, గుంటూరు ఓల్డ్‌క్లబ్‌రోడ్డులోని తులసి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు వ్యవహరించిన తీరుతోనే మోజెస్ ఆత్మ హత్యకు పాల్పడ్డాడని, పోలీసులు అనవసరంగా వేధించటంతో పాటు దుర్భాషలాడిన పరిస్థితుల్లోనే తట్టుకోలేక ఇటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ..ఓల్డ్‌క్లబ్ రోడ్డులో రాస్తా రోకో దిగారు. సంఘటనకు కారణమైన పోలీసు లపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న కొత్తపేట, పాతగుంటూరు, లాలాపేట సీఐలు అన్వర్‌బాషా, ఎంవీ సుబ్బా రావు, ఎం.శ్రీనివాసరావులు తమ సిబ్బందితో సం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా కొద్దిసేపటి తరువాత పోలీసులు ఎమ్మార్పీఎస్ నేతలకు సర్దిచె ప్పటంతో ఆందోళన విరమించారు.



ఎమ్మార్పీఎస్ నేతలతో మాట్లాడుతున్న కొత్తపేట సీఐ అన్వర్‌బాషా